క్లుప్తంగా

ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

చౌటుప్పల్ : ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చౌటుప్పల్ మున్సిపాలిటీకి అమృత్ పథకంలో భాగంగా రూ.21కోట్ల నిధులు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ నాయకులు సోమవారం ప్రధానమంత్రి నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, బీజేపీ జిల్లా కార్యదర్శి ఆలె చిరంజీవి, ముత్యాల భూపాల్‌రెడ్డి, వెంకటేశం, బాతరాజు సత్యం, కట్ట కృష్ణ, వనం ధనుంజయ్య, కడారి అయిలయ్య, లగ్గోని పాండు, కాసుల వెంకటేశం, పక్కీరు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

స్థలాలు, ఇళ్లు ఇవ్వాలని ధర్నా



ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

భువనగిరి : ఇంటి నివేశన స్థలాలు, ఇళ్లు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్ అన్నారు. ఇంటి నివేశన స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో 2వేల మంది అర్హులున్నారన్నారు. హన్మాపురం గ్రామంలో సర్వే నంబర్ 28లో 76 ఎకరాలు, బొమ్మాయిపల్లి బస్వాపురం గ్రామాల్లో ఇంటి నివేషన స్థలాలు కేటాయించినప్పటికీ గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా భూములు పంచలేదన్నారు. అనంతరం కలెక్టరేట్ ఏఓ జగన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సోమన సబిత, బండి జంగమ్మ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పల శాంతికుమార్, సీపీఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, నాయకులు చింతల పెంటయ్య, యాదగిరి, వెంకట్‌రెడ్డి,శ్రీను, నర్సయ్య, ఫర్ముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ట్రస్టు భవనం ప్రారంభం

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణ శివారులో నూతనంగా నిర్మించిన తెలంగాణ పవర్ డిప్లమా ఇంజనీర్స్ అసోసియేషన్ ట్రస్టు భవనాన్ని సోమవారం టీజీపీఎస్‌డీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ ఫరూఖీ ప్రారంభించారు. కార్యక్రమంలో కర్నాటి వరుణ్‌రెడ్డి, రాష్ట్ర జనరల్ సెక్రటరీ పి.బైరీరెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు మధుసూధన్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, చలపతిరావు, మనోజ్‌రెడ్డి, తాజుద్దీన్‌బాబా, నరేష్‌కుమార్, పీ.శ్రీనివాస్, ఎస్.రాజు ఉన్నారు.

నష్టపరిహారం చెల్లించాలి

భువనగిరి రూరల్ : బస్వాపురం ముంపు బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ ఆ గ్రామస్తులు సోమవారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రావుల నందు, ఉడుత ఆంజనేయులు, ఎడ్ల దర్శన్‌రెడ్డి, వల్లందాస్ గండయ్య, హరినాథ్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతులు

చౌటుప్పల్ : చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల పరిధిలోని కొయ్యలగూడెం గ్రామంలో చేనేత కార్మికులు సోమవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ శేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ చేనేత అసోసియేషన్ల ప్రతినిధులు, చేనేత నాయకులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో..

వలిగొండ : ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలని ఉద్యమకారుల సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు సంగెొట్టి కిస్టఫర్ అన్నారు. సోమవారం ఆ సంఘం మండలకమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో శీలం స్వామి ,బాకారం లావణ్య, జోగు అంజయ్య, బత్తిని రవి,మల్లం వెంకటేశం, గంధ మల్లమ్మ, మంటి రమేష్, గంధ మల్ల బాలయ్య పాల్గొన్నారు.

త్రిఫ్టు పథకాన్ని కొనసాగించాలి

భూదాన్‌పోచంపల్లి : త్రిఫ్టు పథకాన్ని కొనసాగించాలని చేనేత జన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు కర్నాటి పురుషోత్తం అన్నారు. సోమవారం తెలంగాణ చేనేత జన సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లా చేనేత, జౌళిశాఖ ఏడీ కామిల్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతకింది రమేష్, మురళి, వెంకటేశం, సత్యనారాయణ పాల్గొన్నారు.

విశ్వకర్మ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

భువనగిరి : విశ్వకర్మ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, కలెక్టర్ హనుమంతు కె.జెండగే కు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఉపేంద్రచారి, నాయకులు రవీంద్రచారి, ప్రతాప్‌చారి, సత్యనారాయణ, చక్రపాణి, నాగారున , మల్లేష్ ఉన్నారు.

ఎన్నికలు నిర్వహించాలి

భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లి పద్మశాలి చేనేత తకార్మిక సంఘం ఎన్నికలను ర్వహించాలని కోరుతూ సోమవారం చేనేత కార్మిక సంఘం నాయకులు సోమవారం పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములుకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో జోగు శ్రీనివాస్, సీత కృష్ణ, అంజయ్య, సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, కృష్ణమూర్తి, భారత భూషన్, శ్రీనివాస్ ఉన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట : ర్యాలీలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



మోత్కూరు : దాచారంలో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

యాదగిరిగుట్ట: ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మున్సిపల్ కేంద్రంలో సోమవారం స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం యాదగిరిపల్లిలో ఈత వనంలో మొక్కలు నాటారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించేందుకు మొక్కలను నాటి సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా, కమిషనర్ అజయ్‌కుమార్‌రెడ్డి, ఎక్సైజ్ సూపరిండెంట్ సైదులు, సీఐ దీపిక, ఎస్సైలు విజయసారధి, నిరోష, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

మోత్కూరు : పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ పాటుపడాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మోత్కూరు మండలం దాచారం గ్రామంలో చేపట్టిన స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి పి.యాదయ్య, వెటర్నరి ఏడీ మోతిలాల్‌నాయక్ సోమిరెడ్డి పాల్గొన్నారు.

మున్సిపల్ కేంద్రంలో..

మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవితాలక్ష్మీ నర్సింహా రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, పోలినేని ఆనందమ్మ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని డి.రేపాక గ్రామంలో స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం గ్రామపంచాయితీ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమానికి మండలానికి చెందిన పలువురు అధికారులు గైర్హజరు కావడంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ క్రిష్ణయ్య, ఎంపీడీఓ శంకరయ్య, తహసీల్దార్ శేష గిరి రావు, ఎంపీఓ ప్రేమలత , అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మధురమ్మ, చేడే చంద్రయ్య, లింగాల నర్సిరెడ్డి, పరుసురాములు, జ్యోజి పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

భువనగిరి రూరల్ : పరిసరాల పరిశుభ్రత పాటించాలి జెడ్పీ డిప్యూటీ సీఈఓ, మండల స్పెషల్ ఆఫీసర్ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని బొల్లెపల్లి గ్రామంలో వన మహోత్సవంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ దినాకర్, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, గుండురావ్, దశరథ, శ్రీనివాస్‌రెడ్డి, సంధ్య, మంగమ్మ పాల్గొన్నారు.



బీబీనగర్ : గూడూరులో మొక్క నాటి నీళ్లు పోస్తున్న డీపీఓ సునంద



భువనగిరి రూరల్ : బొల్లెపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, అధికారులు



భూదాన్‌పోచంపల్లి : ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్, అధికారులు, విద్యార్థులు

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

రాజాపేట: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని మండల వైద్యాధికారి శ్రవణ్‌కుమార్, కార్యదర్శి భాస్కర్‌రెడ్డి అన్నారు. స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో సోమవారం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అరోగ్య, అంగన్‌వాడీ, గ్రామ పంచాయతీ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

గుండాల : స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని మండల ప్రత్యేక అధికారి గూడ వెంకటేశం కోరారు. సోమవారం మండల కేంద్రంలో గ్రామ సభ నిర్వహించి ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డీ ధనుంజయ్, పంచాయతీ కార్యదర్శి మౌనిక, ఏపీఓ ఇమ్మాన్యుయల్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గంధం చంద్రకళ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షమీమ్, సీఆర్‌పీ లింగయ్య పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పచ్చదనం పరిశుభ్రతకు ప్రజలు అధిక ప్రాముఖ్యతనివ్వాలని మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్ అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో స్వచ్ఛదనం -పచ్చదనంలో భాగంగా గాంధీ విగ్రహం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్లాస్టిక్ నిషేధం పై మానవహారం నిర్వహించారు. చిరువ్యాపారులకు క్లాత్ సంచులను పంపిణీ చేశారు. వన మహోత్సవంలో భాగంగా స్థానిక అంగన్‌వాడీ కేంద్రం ఆవరణలో మొక్కలను నాటారు. జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు ప్లాస్టిక్ నిషేధం, పరిసరాల పరిసరాల పరిశుభ్రత, సీజనల్‌వ్యాధులపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్ కుడికాల అఖిల బలరాం, దేవరాయ కుమార్, కో ఆప్షన్ సభ్యుడు జల్ది నర్సింహ, మెడికల్ ఆఫీసర్ శ్రీవాణి, మేనేజర్ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో సోమవారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాములునాయక్, వైద్యాధికారి వంశీకృష్ణ, ఎంపీఓ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఆలేరు మున్సిపల్ కేంద్రంలో స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని సోమవారం మున్సిపల్ కమీషనర్ కె.లక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంతపురి రోడ్డు నుండి రైల్వేగేటు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మండలంలోని కొలనుపాకలో స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యాంజనేయ ప్రసాద్, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండలవ్యాప్తంగా సోమవారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామసభలు నిర్వహించి పరిశుభ్రత ప్రాధాన్యత వివరించారు. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాల్లో ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

మోటకొండూర్: మండలవ్యాప్తంగా సోమవారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ పంచాయతిల వద్ద గ్రామసభలను నిర్వహించారు. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జ్యోతి, ఎంపీఓ చంద్రశేఖర్, గ్రామాల ప్రత్యేకాధికారులు, కార్యదర్శుల పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని గూడూరు గ్రామంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని సోమవారం డీపీఓ సునంద ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీధర్, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఏపీఓ మజీద్, ఏపీం శ్రీనివాస్, ఏపీఓ కళావతి, మాజీ సర్పంచ్ బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలో సోమవారం స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ సందీప్ రెడ్డి, డాక్టర్ స్వర్ణలత, సీసీ గౌరిశంకర్, బోళ్ల లలిత, మైసోళ్ల మత్స్యగిరి, గర్దాసు నర్సింహ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, బాబు పాల్గొన్నారు.



ఆలేరురూరల్ : కొలనుపాకలో..



రామన్నపేట: సిరిపురంలో..



మోటకొండూర్‌లో..



వలిగొండలో..

ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి



మాట్లాడుతున్న గోద శ్రీరాములు

ఆలేరురూరల్ : ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు డిమాండ్ చేశారు. ఆలేరు పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అధ్యక్షతన చేపట్టిన ఒక రోజు ఉపవాస దీక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో చొడబోయిన కనకయ్య, శ్రీనివాస్‌రాజు, రాజయ్య, పరుశరాములు, పసుపునూరి వీరేశం, ఆర్.జనార్దన్, ఉప్పలయ్య, కృష్ణ, మంగ నర్సింహులు, డాక్టార్ సౌజన్య, కొరుటూరి భిక్షపతి, మురళి, సత్యం, రవి, నర్సింహులు, జానమ్మ, అయిలయ్య, పేరపు రాములు, మహేందర్, ఎండీ సలీం పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అమరుల స్ఫూర్తితో ఉద్యమించాలి

రామన్నపేట : కల్లుగీత కార్మిక ఉద్యమాల్లో పాల్గొని అమరులైన మహనీయుల స్ఫూర్తితో ఉద్యమించాలని కల్లుగీత కార్మికసంఘం జిల్లా అధ్యక్షుడు రాగీరు కిష్టయ్య పిలుపునిచ్చారు. సోమవారం ఉత్తటూరులో కల్లుగీత కార్మికసంఘం ఆధ్వర్యంలో చేపట్టిన అమరులయాది సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి పులి భిక్షం, పబ్బు శేఖర్ మునుకుంట్ల లెనిన్, గడ్డమీది సత్తయ్య, పబ్బు యాదయ్య, చెరుకు శ్రీనివాస్, స్వామి, సో మయ్య, మధు, ఉయ్యాల సైదులు, చెరుకు సైదులు, కిరణ్, ప్రవీన్, రాంబాబు, శ్రీకాంత్, స్వామి, యాదమ్మ, వనజ, అండాలు, యాదమ్మ, ధనమ్మ , మారమ్మ, పుష్ప, పద్మ, పున్నమ్మ పాల్గొన్నారు.

ఫ్రీజర్ బాక్స్ అందజేత

మోత్కూరు : మండలంలోని దాచారం గ్రామానికి చెందిన దాత కర్నె జ్యోతి వీరేశం సోమవారం గ్రామపంచాయతీకి సుమారు రూ.70 వేల విలువైన ఫ్రీజర్ బాక్స్ (శవ పేటిక) అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఎస్.మోతిలాల్, మాజీ ఉప సర్పంచ్ మంగపండ్ల ధనమ్మ, అంతటి సంతు, రేణుక, అండెం అనిత, వెంకట్‌రెడ్డి, బాల్‌రెడ్డి, అయిలయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ రాక

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జలాల్‌పురం, భీమనపల్లి గ్రామాల్లో మంగళవారం నిర్వహించే 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమాల్లో రాష్ట్ర పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేశ్‌కుమార్ పాల్గొంటారని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు కూడా పాల్గొననున్నారని పేర్కొన్నారు.

చదువులో రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్‌రెడ్డి

సంస్థాన్ నారాయణపురం: చదువులో రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు పరిశీలించారు. అదనపు తరగతి గదులు నిర్మించేందుకు నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. పలువురి లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. సంఘం బంధం భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని.. అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని పోలీస్ బెటాలియన్‌కు భూములు కేటాయించొద్దని పలువురు వినతులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుత్త ఉమాదేవి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ దీన్‌దయాల్, తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీఓ ప్రమోద్ కుమార్, ఏఈ శ్రీనివాస్‌రెడ్డి, ఏపూరి సతీష్, ఎనుముల శంకర్‌రెడ్డి, దోనూరి జైపాల్‌రెడ్డి, జక్కడి సుదర్శన్‌రెడ్డి, జక్కడి సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

బెల్ట్ షాపుల నిషేధించాలి

బెల్ట్ షాపులు లేకుండా చేయండి సారు అంటూ మహిళలు ఎమ్మెల్యే ముందు తమ ఆవేదన వ్యక్తం చేసింది. వెంటనే స్పందించిన ఆయన పోలీసు ఉన్నతాధికారులను అక్కడికి పిలిచి బెల్ట్ షాపులపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. ఎక్కడ బెల్ట్ షాపుల్లో మద్యం అమ్మినా వెంటనే పోలీసులకు తెలియజేయాలంటూ సూచన చేస్తూ..దగ్గరుండి పోలీసుల నంబర్లను మహిళలకు ఇచ్చారు.

ప్రొఫెసర్ జయశంకర్‌కు నివాళి

భువనగిరి : పట్టణంలోని శ్రీ సాయికృప డిగ్రీ కళాశాలల ఆధ్వర్యంలో సోమవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి తెలంగాణ లెక్చరర్స్ ఫోరం రాష్ట్ర చైర్మన్ కత్తి వెంకటస్వామి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ లెక్చరర్స్ ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా కర్తాల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులుగా నియమించిన యాకుబ్ బాబాలకు నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఫోరం అసోసియేట్ అధ్యక్షుడు కోడిమాల కృష్ణ, కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్‌కుమార్, సింగనబోయిన మల్లేశం, వాగ్దేవి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రవణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో శ్రావణమాస పూజలు




చౌటుప్పల్ : కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో శ్రావణమాస పూజల్లో పాల్గొన్న భక్తులు

భువనగిరి : శ్రావణ మాసం తొలి సోమవారం సందర్భంగా పట్టణంలోని శ్రీ దక్షిణేశ్వర స్వామి, పచ్చలకట్టసోమేశ్వరాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం, రాంప్రసాద్, మల్లికార్జున్ పాల్గొన్నారు.


చౌటుప్పల్ : శ్రావణమాసం ప్రారంభం కావడంతో మండల వ్యాప్తంగా శ్రావణమాస పూజలు సోమవారం ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో బొబ్బిళ్ల మురళి, కాంశెట్టి చంద్రశేఖర్, గుర్రం వెంకటేశం, పోలోజు శ్రీలతశ్రీనివాస్‌చారి, తూర్పాటి నర్సింహ , మంచికంటి భాస్కర్ పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రావణ మాస తొలి సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ కుమారుడు అభిరామ్, కూతురు వెన్నెల పూరుమీద అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రామచంద్రు, యాదయ్య, అంజయ్య, రాజు, జనార్దన్ పాల్గొన్నారు.

కష్టపడి చదివారు.. కొలువులు సాధించారు



బుంగ నాగరాజు



నకిరేకంటి నరేష్

మోత్కూరు : మోత్కూరు మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేస్తున్న మున్సిపల్ పరిధిలోని కొండగడప గ్రామానికి బుంగ సోమయ్య, ప్రమీల దంపతుల కుమారుడు నాగరాజు ఇటీవల టీజీఎస్ విడుదల చేసిన ఏఈఈ ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో 794వ ర్యాంకుతో మున్సిపల్ పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగంలో ఏఈఈ ఉద్యోగం సాధించాడు. తండ్రి పారిశుద్ధ్య కార్మికుడిగా.. తల్లి కూలి పని చేస్తూ కష్టపడి కుమారుడిని చదివించారు. ఉద్యోగ సాధించడం పట్ల పలువురు గ్రామస్తులు అభినందించారు. అదేవిధంగా మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని గాంధీనగర్ కాలనీకి చెందిన నకిరేకంటి నరేష్ ఇటీవల ప్రకటించిన తెలంగాణ సివిల్ ఇంజనీరింగ్‌లో ఆర్‌డబ్ల్యూఎస్ శాఖలో ఏఈఈగా ఉద్యోగాన్ని సాధించాడు. చిన్నతనంలోనే నరేష్ తండ్రి యాదయ్య చనిపోయాడు. సోదరుడు శ్రీను కుటుంబ యజమానిగా బాధ్యతలు పోషిస్తూ తల్లి కూలి పని చేస్తూ నరేష్‌ను చదివించారు. ఇటీవల ఆర్‌డబ్ల్యూఎస్ శాఖలో ఏఈఈగా నరేష్ ఉద్యోగం సాధించడంతో కుటుంబ సభ్యులు ఆనంద వ్యక్తం చేస్తున్నారు.



వెంకటరమణ

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో నివాసం ఉండే కట్ట రవీందర్ -పుష్ప దంపతుల కుమారుడు కట్టా వెంకటరమణ ఎంటెక్ వరకు హైదరాబాద్‌లో చదువుకున్నాడు. ఉగ్యోగ ప్రయత్నం చేస్తున్న క్రమంలో 2023లో స్టాఫ్ సెలక్షన్ కమిటీలో జూనియర్ ఇంజనీర్‌గా ఎంపికయ్యాడు. కాగా ఇటీవల వెలువడిన నీటిపారుదల శాఖ ఫలితాల్లో ఏఈఈగా ఉద్యోగం సాధించాడు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాన్ని వదులుకొని ఏఈఈ ఉద్యోగంలో చేరుతానని వెంకటరమణ తెలిపారు.

పోలీసులపై చర్య తీసుకోవాలి

మోత్కూరు : సైబరాబాద్ పరిధిలోని షాద్‌నగర్ పట్టణంలో అంబేద్కర్ కాలనీకి చెందిన దళిత మహిళ సునీతపై విచక్షణ రహితంగా దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో సోమవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో చెడిపల్లి రఘుపతి, కూరెళ్ల రమేష్, నాయకులు అన్నందాస్ సాగర్, బందెల శ్రీను, నరేష్, వెంకన్న, యాదగిరి, సందీప్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : ఎస్సీ మహిళలపై విచక్షణ రహితంగా దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. దొంగతనం కేసు విచారణలో మహిళపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడాన్ని ఖండిస్తున్నామన్నారు.

సంక్షిప్త సమాచారం

మోదీ ఫొటో లేదని నిరసన

భువనగిరి : పట్టణంలోని ప్రగతి నగర్‌లో కేంద్రం ప్రవేశపెట్టిన అమృత్ 2.0 పథకంలో భాగంగా చేపట్టిన వాటర్ సప్లై పనుల శంకుస్థాపన సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ పై ప్రధాని నరేంద్ర మోడి ఫొటో లేదని బీజేపీ నాయకులు సోమవారం నిరసన తెలిపారు. ఫ్లెక్సీపై ఎందుకు ప్రధాని నరేంద్ర మోదీ ఫొటో ఏర్పాటు చేయాలని అధికారులను ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్, మాయ దశరథ, కౌన్సిలర్ జనగాం క విత, జనగాం నర్సింహ చారి ఉన్నారు.

ఉచిత వైద్యశిబిరం

రామన్నపేట : మండలంలోని ఉత్తటూరు ప్రాథమికోన్నత పాఠశాలలో నకిరేకల్ లయన్స్‌క్లబ్, నవ్యక్లబ్ ఆధ్వర్యంలో హైదారాబాద్ మహాలక్ష్మి కంటి ఆస్పత్రి సహకారంతో సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. విద్యార్థులకు కంటి పరీక్షలు చేసి నోటు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ ప్రకాశ్ రావు, ఆంజనేయులు, సరోజ, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, నవ్యక్లబ్ ప్రెసిడెంట్ రమాదేవి, రాజ్యలక్ష్మీ, రామ్మోహన్‌రావు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

చౌటుప్పల్ : మండల పరిధిలోని ఎస్.లింగోటం గ్రామంలో ఓంకారేశ్వరస్వామి దేవాలయం నుంచి అంజనేయస్వామి దేవాలయం వరకు హెచ్ఎండీఏ నిధులతో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులను సోమవారం మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, సింగిల్‌విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో చేవెళ్లి శివకృష్ణ, కుర్నాల వెంకటేశ్, గంగాధర్, జనార్దన్, బాతరాజు లింగస్వామి, బొడిగె ఆనంద్ పాపయ్య, నరహరి, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

మోటకొండూర్: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి గాయాలైన ఘటన మండలంలోని కాటేపల్లి సమీపంలో సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. మోటకొండూర్ మండలంలోని నాంచారిపేట గ్రామానికి చెందిన ముసుకు మల్లారెడ్డి (65) పులిగిల్లా గోళిగూడెం గ్రామానికి తన బంధువు ఇంటి వెళ్లాడు. తిరిగి వస్తున్న క్రమంలో రాయిగిరి-మోత్కూర్ ప్రధాన రహదారిలోని కాటేపల్లి-ముత్తిరెడ్డిగూడెం మధ్యలో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జ్ వద్ద అదుపు తప్పి పడిపోయాడు. దీంతో తలకు గాయాలయ్యాయి.

ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులకు సన్మానం

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని మార్కండేశ్వరస్వామి దేవాలయ నూతన ధర్మకర్తల మండలి అధ్యక్షుడు సీత సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు భారత అంజనేయులు, ప్రధానకార్యదర్శి అంకం యాదగిరి, కోశాధికారి ఇంజమూరి యాదగిరి, ధర్మకర్తలను సోమవారం సోమవారం పోచంపల్లి సిల్క్ యారన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిల్క్‌యారన్ అసోసియేషన్ అధ్యక్షుడు సూరెపల్లి రవీందర్, ఇంజమూరి యాదగిరి, కృష్ణమూర్తి, స్వామి, అంజనేయులు, కృష్ణ, సురేశ్, శ్రీహరి పాల్గొన్నారు.

కోర్టు నిర్మాణానికి సహకరించాలి

భువనగిరి రూరల్ : భువనగిరి పట్టణంలో నిర్మిస్తున్న జిల్లా కోర్టు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసేందుకు సహకరించాలని బార్ అసోసియేషన్ సభ్యులు సోమవారం ప్రభుత్వ చీఫ్ విప్ బీర్ల ఐలయ్యను కోరారు. సోమవారం కోర్టుకు వచ్చిన బీర్ల ఐలయ్యను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బాబురావు, అంజయ్య, పైళ్ల లిగారెడ్డి, నాయిని విద్యాసాగర్ పాల్గొన్నారు.

దళితులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

రామన్నపేట: దళితులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ దళితమోర్చా రాష్ట్ర ప్రధానకార్యదర్శి నకిరేకంటి మొగులయ్య మాట్లాడుతూ దళితులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని విమర్శించారేఉ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వడ్డీలేని రుణాలు ఇవ్వాలన్నారు. బీజేపీ ఎస్సీ మోర్చా మండలఅధ్యక్షుడు రాపోలు రమేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పల్లపు దుర్గయ్య, శివక్రిష్ణ, మదూరి ప్రభాకర్ రావు, అంజయ్య, వెంకటేశం, యాదయ్య, రచ్చ ఆనంద్, రాపోలు గణేష్ పాల్గొన్నారు.

హాస్టల్ వార్డెన్‌ను సస్పెండ్ చేయాలని ధర్నా

భువనగిరి : ఎస్టీ బాలుర హాస్టల్ వార్డెన్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం సంబంధిత అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చింతల శివ, లావుడియా రాజు మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడం లేదని.. మెను పాటించడంలో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న వార్డెన్‌ను సస్పెండ్ చేయాలన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు ఈర్ల రాహుల్, నేహల్, భవానీ శంకర్, సందీప్, విద్యార్థులు సిద్ధు, పవన్, ప్రశాంత్, నవీన్, రజనికాంత్, మోహన్ పాల్గొన్నారు.

వయనాడ్ విలయాన్ని జాతీయ విపత్తుగా గుర్తించాలి

భువనగిరి : కేరళలోని వయనాడ్‌లో నెలకొన్న ప్రకృతి వైపరీత్యాన్ని జాతీయ విపత్తుగా కేంద్రం ప్రకటించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. వయనాడ్ వరద బాధితుల కోసం సోమవారం అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో విరాళాలను సేకరించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేష్, మహేందర్, ఏశాల అశోక్, పాల్గొన్నారు.

రామన్నపేట : కేరళ రాష్ట్రంలోని వయనాడ్ వరద బాధితుల కోసం సీపీఎం నాయకులు సోమవారం మండల కేంద్రంలో విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి వెంకటేశం, పెంటయ్య, నాగటి ఉపేందర్, గాదె నరేందర్, ఆముద ఆంజనేయులు, సురేందర్, ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

వలిగొండ : కేరళ రాష్ట్రంలోని వయనాడ్ వరద బాధితుల కోసం సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో సీపీఎం నాయకులు విరాళాలు సేకరించారు. కార్యక్రమంలో సిర్పంగి స్వామి , ముత్యాలు, సురేందర్ పాల్గొన్నారు.